# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 300 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.19.02.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆర్ధప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ఢిల్లీ సీఎంగా రేఖ గుప్తా!




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 18

ఢిల్లీ సీఎంగా రేఖ గుప్తా పేరు దాదాపు ఖరారైనట్లుగా తెలుస్తోంది. బీజేపీ అధిష్టానం ఆమె వైపే మొగ్గు చూపుతున్నట్లుగా జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇవాళ అధికారికంగా ఈమె పేరును బీజేపీ పెద్దలు ప్రకటించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. రేఖ గుప్తా షాలిమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళా సీఎంలు లేరు. అందుకోసమే ఢిల్లీ పీఠంపై మహిళను కూర్చోబెట్టాలని హైకమాండ్ భావిస్తోన్నట్లు తెలుస్తోంది.

## మహాశివరాత్రి మహోత్సవానికి సీఎంని ఆహ్వానించిన వేములవాడ రాజేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 18

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ని కలిసి మహా శివరాత్రి జాతర మహోత్సవానికి ఆహ్వానించిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు, ఆలయ అధికారులు. పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. వేములవాడ ఆలయ అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్న సీఎం భూసేకరణ, అభివృద్ధికి వెంటనే నిధులు విడుదల చేయాలని ఆదేశం

## ఏపీలో వేలానికి 905 టన్నుల ఎర్రచందనం



విజయవాడ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 18

ఏపీ రాష్ట్రంలో 21వ విడత ఎర్రచందనం వేలానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. మొత్తం 905.671టన్నుల ఎర్ర చందనాన్ని విక్రయించటం కోసం గ్లోబల్ ఈటెండర్లు పిలవటానికి అనుమతిచ్చింది. ఏ, బీ, సీ గ్రేడుల సరుకు మొత్తాన్ని మూడు దశల్లో వేలం వేయనుంది. ఫిబ్రవరి 28న తొలిదశ, మార్చి 6న రెండోదశ, మార్చి 13న మూడోదశ వేలం వేయనుంది. ఈమేరకు అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంత రాము ఉత్తర్వులును జారీచేశారు.

## టికెట్ లేకుండా మహా కుంభమేళాకు రైలులో వెళ్లొచ్చని మోడీ చెప్పాడు



బీహార్/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 18

అందుకే టిక్కెట్లు తీసుకోలేదని రైల్వే అధికారులకు సమాధానమిచ్చిన భక్తుల బృందంబీహార్–బాక్సార్ రైల్వే స్టేషన్లో తనిఖీలుచేసినరైల్వేఅధికారులకువింత అనుభవం.

## రంజాన్.. తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన




నివాస్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్: మార్చి 31న రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగులు, టీచర్లు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, బోర్డ్స్, కార్పొరేషన్స్, పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ మార్చి 3 నుంచి మార్చి 31 వరకూ సాయంత్రం 4 గంటలకే ఆఫీస్?ల నుంచి, స్కూళ్ల నుంచి వెళ్లిపోవచ్చని తెలంగాణ ప్రభుత్వం సర్క్యులర్?లో స్పష్టం చేసింది. రంజాన్ మాసంలో అత్యంత నియమనిష్టలతో ఉపవాస దీక్షలతో గడిపే ముస్లింలు రాత్రింబవళ్లూ నమాజ్‌లో లీనమై ఉంటారు. సాధారణంగా ముస్లింలు రోజూ ఐదుసార్లు నమాజ్ చేస్తుంటారు. వీటికి తోడు రంజాన్ నెలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. రాత్రి (ఇషా) ఫర్జ్ నమాజ్ తర్వాత అదనంగా 20 రకాతుల తరావీహ్ నమాజ్ చేస్తారు.

## అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు పెట్టండిఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 18

రాష్ట్రంలో మొత్తం పోలీస్ స్టేషన్ల సంఖ్య 1,392 1,001 స్టేషన్లలోనే సీసీ కెమెరాల ఏర్పాటు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేయాలన్న హైకోర్టు రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో మొత్తం 1,392 పోలీస్ స్టేషన్లు ఉంటే... కేవలం 1,001 స్టేషన్లలోనే సీసీ కెమెరాలు ఎందుకు పెట్టారని ప్రశ్నించింది. మిగిలిన స్టేషన్లలో కెమెరాలు ఎందుకు పెట్టలేదని నిలదీసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం అన్ని పీఎస్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. అన్ని పోలీస్ స్టేషన్లలో ఉన్న సీసీ కెమెరాల పనితీరుపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. జైళ్లలో ఉన్న సీసీ కెమెరాల పనితీరుపై కూడా నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. గతంలో కూడా పీఎస్ లు, జైళ్లలో సీసీ కెమెరాలపై హైకోర్టులో విచారణ జరిగింది. అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అప్పట్లోనే హైకోర్టు ఆదేశించింది. అయితే, పీఎస్ లు, జైళ్లలో సీసీ కెమెరాలను అమర్చినప్పటికీ నిర్వహణ, సాంకేతిక కారణాల కారణంగా చాలా కెమెరాలు పని చేయడం లేదు. దీంతో, సుప్రీంకోర్టు మార్గదర్శకాల అమలులో పురోగతి లేదంటూ హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలయింది. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధించి మరోసారి కీలక ఆదేశాలను జారీ చేసింది.

## పగడ్బందీగా భూ భారతి విధివిధానాలు త్వరలోనే చట్టం అమలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




హైదరాబాద్ నివాస్ న్యూస్

ఫిబ్రవరి 18 పగడ్బందీగా కొత్త రెవెన్యూ చట్టం భూ భారతి విధివిధానాలు రూపొందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. హైదరాబాద్ లోని ఎంసీహెచ్ఆర్డీలో రెవెన్యూశాఖ అధికారులతో సమీక్ష జరిపిన పొంగులేటి. గత సర్కార్ హయాంలోని రెవెన్యూ చట్టంలో అన్నీ లోపాలు, లొసుగులే ఉన్నాయన్నారు. చట్టం తీసుకొచ్చి మూడేళ్లైనా విధివిధానాలు రూపొందించలేదన్నారు. మేధావులు, నిపుణులతో చర్చించి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టం భూ భారతిని తీసుకొచ్చిందని చెప్పారు పొంగులేటి. భూ భారతి చట్టం తరతరాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుందన్నారు. వీలైనంత త్వరగా విధివిధానాల రూపొందించి.. భూ భారతి రెవెన్యూ చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. భూ భారతి చట్టం పెను మార్పులు తీసుకొస్తుందన్నారు పొంగులేటి. 2024 డిసెంబర్ 20 తెలంగాణ భూ భారతి (భూహక్కుల చట్టం)–2024 బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. 2025జనవరి 9న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు.

## ఫిబ్రవరిలోనే అడుగంటుతున్న భూగర్భ జలాలు.

### నెల రోజుల్లో 1.21 మీటర్ల దిగువకు జిల్లాలో 10.85 మీటర్ల లోతులో భూగర్భజలాలు




సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్

ఫిబ్రవరి 18 సిద్దిపేట జిల్లాలో భూగర్భ జలాలు వేగంగా పడిపోతున్నాయి. జనవరిలో భూగర్భ జలాలు 8 మీటర్ల లోతులో ఉంటే ఫిబ్రవరి మొదటి వారం నాటికే జిల్లాలో 10.85 మీటర్లకు తగ్గిపోయాయి. నెలరోజుల వ్యవధిలోనే 1.21 మీటర్ల మేర నీటిమట్టం తగ్గడంతో యాసంగి పంటల సాగుపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఎండల తీవ్రతతో రానున్న రోజుల్లో వరి పంటకు నీటి లభ్యత సమస్యగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రస్తుత రబీ సీజన్‌లో జిల్లాలో మొత్తం 3.76 లక్షల ఎకరాల్లో పంటల సాగు చేస్తుండగా అందులో బోర్లపైనే ఆధారపడి 3.30 లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేశారు.

ఎంపిక చేసిన గ్రామాల్లో టెస్ట్ లు

భూగర్భ జల విభాగం ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో రెండు నుంచి మూడు గ్రామాల్లో ప్రతి నెల15 నుంచి 30వ తేదీ వరకు భూగర్భ జలాల మట్టాలను పరీక్షిస్తుంటారు. గత నెలాఖరుకు జిల్లాలోని ములుగులో మండలంలో 29.52, దుబ్బాక మండలం గంభీర్ పూర్ లో 25.12, దౌల్తాబాద్ మండలం ముబారన్ పూర్ లో 24.40, దొమ్మాటలో 20.35, అక్బర్ పేట భూంపల్లి మండలం పోతారెడ్డిపేటలో 20.30, చిట్టాపూర్‌లో 17.89 జగదేవ్ పూర్ మండలం ధర్మారంలో 17.67 మీటర్ల లోతుల్లోకి భూగర్భజలాలు పడిపోయాయి. ముఖ్యంగా హుస్నాబాద్, సిద్దిపేట, చేర్యాల వ్యవసాయ డివిజన్లలో ప్రస్తుతం పరిస్థితి ఆందోళనకరంగా కనిపిస్తోంది.

బోర్లనుంచి నీళ్లు రావడం లేదు

బోర్లపై ఆశతో యాసంగిలో ఆరెకరాల్లో వరిసాగు చేశా. ఇప్పుడే బోరు నుంచి నీళ్లు రావడం లేదు. ఫిబ్రవరి ఆరంభంలోనే బోరు పరిస్థితి ఇలా ఉంటే రానున్న రోజుల్లో మరింత కష్టమయ్యేలా ఉంది. పంట చేతికి వస్తుందో రాదో అన్న భయం వేస్తోంది.

తూముల రామస్వామి , రైతు గుగ్గిళ్ల పెట్టుబడైనా వస్తుందో రాదో

యాసంగిలో మూడెకరాల్లో వరి పంట వేశాను. రూ. 30 వేల వరకు ఖర్చు చేశారు. బోరు బావి నుంచి నీరు సరిగా రావడం లేదు. దీంతో మోయ తుమ్మెద వాగులో వావి పూడిక తీసి మోటారుతో పంటలకు నీళ్లు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. పెట్టుబడి ఖర్చులు అయినా వస్తాయో రావో అని అనిపిస్తుంది.– రైతు పొన్నాల శంకర్, గాగిల్లాపూర్

## హడావుడిగా కొత్త సీఈసీ పేరును కేంద్రం ప్రకటించింది : రాహుల్ గాంధీ

నివాస్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ : కొత్త చీఫ్ ఎన్నికల కమీషనర్‌గా జ్ఞానేశ్వర్ కుమార్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. సుప్రీంకోర్టు ఆదేశాలను కేంద్ర సర్కారు తుంగలో తొక్కినట్లు ఆరోపించారు. సీఈసీ ఎంపిక ప్రక్రియలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఉండాలని, కానీ చీఫ్ జస్టిస్ లేకుండానే హడావుడిగా సీఈసీ పేరును ప్రకటించినట్లు రాహుల్ విమర్శించారు. ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి ఈ ప్రక్రియలో అమర్యాదపూర్వకంగా వ్యవహరించినట్లు ఆరోపించారు. సీఈసీ నియమాక ప్రక్రియపై ప్రస్తుతం సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. నియామక ప్యానల్ నుంచి సీజేఐని తొలగించడం వల్ల కోట్లాది మంది ఓటర్ల ఆందోళనలను మరింత ఆందోళనకరంగా మార్చినట్లు రాహుల్ ఆరోపించారు. 1949లో ఎన్నికల సంఘం ఏర్పాటు విషయంలో చేసిన వార్నింగ్‌ను కేంద్ర ప్రభుత్వం పక్కనపెట్టిందన్నారు.

# లింగమంతుల స్వామి జాతర

-ఆ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సల్లగుండాలి
-లింగమంతుల స్వామి యాదవుల ఆరాధ్య దైవం
-జాతరలు తెలంగాణ సాంస్కృతిక వారధులు
-నీలం మధు ముదిరాజ్





పటాన్ చెరు: ఫిబ్రవరి 18 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

ఉమ్మడి నల్గొండ జిల్లా సూర్యాపేట నియోజకవర్గం దురాజ్ పల్లిలో జరిగే తెలంగాణ రెండవ పెద్ద జాతరైన పెద్దగట్టు (గొల్లగట్టు) లింగమంతుల స్వామి ని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ మంగళవారం స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నీలంకు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ తెలంగాణలో నిర్వహించే జాతరలు మన సంస్కృతి సాంప్రదాయాలకు వారధి అన్నారు. జాతరల తో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం అలవడంతో పాటు ప్రజల మధ్య ఐక్యమత్యం వెల్లివిరుస్తుందన్నారు. తెలంగాణలోని రెండవ అతిపెద్ద జాతరైన పెద్దగట్టు(గొల్లగట్టు) లింగమంతుల స్వామి యాదవుల ఆరాధ్య దైవం అన్నారు. డిల్లెం బల్లెం శబ్దాలతో ఓ లింగ నామస్మరణతో తమ వారంతా బాగుండాలంటూ మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. రెండేళ్లకు ఒకసారి ఐదు రోజులపాటు జరిగే ఈ జాతర ఉత్సవాలను ప్రజలంతా ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆ స్వామి వారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్మూర్తి యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్,తుంగతుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, జిల్లా అధ్యక్షులు కోల కరుణాకర్, అశోక్, లింగన్న, ప్రసాద్, నరేష్,మహేష్, మనోహర్, వినయ్, కోటి, వికాస్, ఉత్సవ నిర్వహకులు, భక్తులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట(కేసరగిరిక్షేత్రం)బ్రహ్మోత్సవా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి: అదనపు కలెక్టరు

నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్

మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని కీసర గుట్ట (కేసరగిరి క్షేత్రం) శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను వైభోవేతంగా నిర్వహించాలని భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 24వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై ఆలయంలోని కార్యాలయంలో ఆలయ ఛైర్మన్ నారాయణ శర్మ, ఆలయఈఓ సుధాకర్ రెడ్డి, జిల్లా అధికారులు, ఆలయ కమిటీతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి భక్తులకు సౌకర్యం కల్పించాలనిసూచించారు. మహాశివరాత్రితో పాటు అంతకు ముందు, తర్వాత రోజుల్లో సైతం భక్తులు ఎక్కువగానే వస్తారని దీనిని దృష్టిలో ఉంచుకొని ఆలయ సిబ్బంది సైతం ఎక్కువ మందికి స్వామి వారి దర్శనం కలిగేలా చూడాల్సిందిగా సూచించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు క్యూలైన్ లను పెంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, అదే విధంగా వృద్దులకు, దివ్యాంగుల కోసం ఆటోలను అందుబాటులో ఉంచాలన్నారు. భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. భక్తులకు అత్యవసర చికిత్సకై అవసరమైన వైద్య సిబ్బంది, మందులు అందుబాటులో ఉండాలన్నారు. బ్యారికేడ్, దర్శనం క్యూ లైన్, పార్కింగ్కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నాయని అందుకు జాతరలో భక్తులకు అందుబాటులో అవసరమైన అన్ని చోట్ల త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని వాటర్ వర్క్స్ వారికీ తెలిపారు. జాతరలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని అందుకు సంబంధించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని ఈ విషయంలో మున్సిపాలిటి అధికారు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు



చేయాల్సిందిగా తెలిపారు. కీసర గుట్ట బ్రహ్మోత్సవాల జాతరలో పూజ సామాగ్రి , ఆహార పదార్థాల నుంచి మొదలుకొని అన్ని రకాల వస్తువుల విక్రయానికి సంబంధించి ధరలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కువ ధరలకు విక్రయించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖ అధికారులు వ్యాపారులకు తెలపాలన్నారు. జాతర రోజుల్లో ఆలయ పరిసరాల్లో అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైరింజన్ను అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అలాగే గుట్ట కింద ఉన్నచెరువు దగ్గర గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్య శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కీసర ఆలయంకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆలయ ఈవో, ఛైర్మన్ కు తెలిపారు. అత్యవసర విభాగాలైన పోలీసు, ట్రాఫిక్, విద్యుత్తు, ఫైర్, మెడికల్, శానిటేషన్ విభాగాలలో మూడు షిఫ్టులలో విధులు నిర్వహించేలా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. మహాశివరాత్రికి కీసరగుట్టలో శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ సమావేశంలో స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శనం కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఆన్లైన్ వెబ్సైట్నుఅదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సమావేశంలో ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, పోలీసు, విద్యా, వైద్య, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ట్రాఫిక్, సమాచార, మత్స్య, ఫైర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కేసు వాదిస్తూ హైకోర్టులో న్యాయవాదికి గుండెపోటు




హైదరాబాద్, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 18

తెలంగాణ హైకోర్టులో కేసు వాదిస్తూ కుప్పకూలిన సీనియర్ న్యాయవాది వేణుగోపాల్ రావు హాస్పిటల్ కు తరలించే లోపే మార్గ మధ్యలో మృతి చెందిన వేణుగోపాల్ రావు న్యాయవాది మృతికి సంతాపంగా హై కోర్టులో అన్ని బెంచ్ లలో విచారణ నిలిపివేసిన జడ్జిలు అన్ని కోర్టులో విచారణలు రేపటికి వాయిదా వేసిన న్యాయమూర్తులు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్నిప్రారంభించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం క్రిష్ణ మండలంలోని కున్సి గ్రామ రైతు వేదికలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చుట్టూ పక్కల గ్రామ ప్రజలు కందూరు రామ్ రెడ్డి లయన్స్ కంటి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుకు కృషి చేసిన వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి , నియోజకవర్గ ముఖ్యనాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు గుంటూరు మిర్చి యార్డులో జగన్ పర్యటనకు అనుమతి నిరాకరణ.

ఎన్నికల కోడ్ కారణంగా అనుమతి లేదన్న అధికారులు.
జగన్ను యార్డులోకి అనుమతించవద్దని కలెక్టర్ ఆదేశాలు.



గుంటూరు నివాస్ న్యూస్ ఫిబ్రవరి 18

వైసీపీ నేతలకు సమాచారం ఇచ్చిన యార్డుఅధికారులు.యార్డులోకి వస్తే కేసులు నమోదు అవుతాయని హెచ్చరిక

# పరాకాష్టకు చేరిన 'కలెక్టరేట్ పిఐఓ' నిర్లక్ష్యం.

సంగారెడ్డి, ఫిబ్రవరి 18, నివాస్ న్యూస్...

సంగారెడ్డి జిల్లా, జిల్లా కేంద్రం, సంగారెడ్డి పట్టణం, కలెక్టరేట్ కార్యాలయం, పిఐఓ 'నిర్లక్ష్యపు పనితనం' మరొక్కసారి తెరమీదికి వచ్చింది. 'అర్.టి.ఐ దరఖాస్తు' అంటేనే ఒక చులకన భావం అనే ఆలోచన సంగారెడ్డి జిల్లా కేంద్రం సంగారెడ్డి పిఐఓ నుండి మొదలవుతుంది అంటే అతిశయోక్తి కాదేమో.! గత చరిత్ర చుసిన ఇలాంటి వార్తలు ఒకటి కాదు రెండు కాదు అనేకం, కోకొల్లలుగా చెప్పుకోవచ్చు. ఫిబ్రవరి 1 వ తేదీ నాడు మునిసిపలిటీ, సంగారెడ్డి కార్యాలయానికి సంబదించిన సమాచారం కోరుతూ.. జిల్లా కలెక్టరేట్ ద్వారా ఒక అర్.టి.ఐ దరఖాస్తు వచ్చింది. అందులో భాగంగా లె .నం.బి4 / 332 / 2025, ఫిబ్రవరి 05 వ తేదీ నాడు అర్.టి.ఐ సెక్షన్ 6(3) ప్రకారం 'డైరెక్టరేట్ అఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి' కి పంపించారు. సంగారెడ్డి మునిసిపల్ కార్యాలయానికి పంపవలసిన దస్తావేజులను 'డైరెక్టరేట్ అఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి' కి పంపించి 'కలెక్టరేట్ పిఐఓ' మరొక్కసారి విధుల పట్ల వారి నిర్లక్ష్యం ప్రదర్శించారు. కేవలం వారి కార్యాలయం నుండి బాధ్యతలు ఇతర కార్యాలయ




అధికారులపైకి నెట్టివేయడంలో ఈ అధికారి మహాఘనుడు. వారు పంపవలసిన విలువైన దస్తవేజులను సంబంధిత శాఖలకు పంపిస్తున్నామా.? లేదా.? అని ఒకటికి రెండు సార్లు వారి పని పట్ల శ్రద్ధ వహించడానికి, ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవడానికి కించిత్తు ఆసక్తి చూపించరు. వారి పని పట్ల తనిఖీచేయడానికి ఏ మాత్రం ఇష్టపడని సోమరితనం ఈ అధికారి సొంతం. తద్వార ప్రభుత్వ ధనం, సమయం, పనిభారం రేటింపు అవ్వడానికి ఈ అధికారి నిర్లక్ష్యం ప్రధానకారణం అని చెప్పుకోవచ్చు.

# టి టి డిఅన్నప్రసాదం ట్రస్టుకు రూ.11 కోట్ల డొనేషన్




తిరుమల తిరుపతి నివాస్ న్యూస్ ఫిబ్రవరి 18

తిరుమల శ్రీవారి అన్నప్రసాదం ట్రస్టుకు రూ. 11 కోట్ల భారీ విరాళం అందింది. ముంబైలోని ప్రసీద్ యూనో ఫ్యామిలీ ట్రస్ట్కు చెందిన తుషార్ కుమార్ డొనేషన్ డీడీని టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరికి అందించారు. ఈ సందర్భంగా తుషార్ను వెంకయ్య సన్మానించి, అభినందించారు.

# మహాశివరాత్రికి బ్రేక్ దర్శనం..

నివాస్ న్యూస్ ప్రతినిధి

వేములవాడ : వేములవాడ పట్టణంలో జరిగే మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం 300 రూపాయలతో కూడిన ప్రత్యేకమైన బ్రేక్ దర్శనం కల్పించనున్నారు. ఈ సందర్భంగా బ్రేక్ దర్శన క్యూలైన్లను ఆలయ ఈఈ రాజేశ్వర్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామ్ కిషన్ రావు పరిశీలించారు. స్వామి వారి దర్శనానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత..



నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను మంగళవారం తెల్లవారుజామున కొత్తగూడెం స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అశ్వారావుపేట శివారులో పట్టుకున్నారు. స్థానిక ఎస్.హెచ్.ఓ ఎస్సై యయాతి రాజు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని అనంతారం గ్రామ శివారు లోగల వాగు నుంచి ఏలాంటి అనుమతులు లేకుండా అశ్వారావుపేట కు ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఎస్.బీ పోలీస్ పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించారు.

# ఒలంపియాడ్ లో సత్తా చాటిన 'డఫోడిల్స్' విద్యార్థులు

పాఠశాల స్థాయి నుంచే ఒలంపియాడ్ విద్య పై దృష్టి పెట్టాలి
డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్
విద్యార్థులుకు ప్రత్యేక అభినందన కార్యక్రమం
పాఠశాల యాజమాన్యనికి,విద్యార్థులను ప్రముఖులా అభినందనలు!

నివాస్ న్యూస్ ప్రతినిధి

ప్రస్తుత పోటీ ప్రపంచంలో జాతీయ స్థాయిలో ఇంజినీరింగ్, మెడికల్ సీటు సాధించడం కష్టతరంగా మారింది. పాఠశాల స్థాయి నుంచే ఉత్తమ ఒలంపియాడ్ విద్య పై దృష్టి పెడితే నేటి కాలంలో సీటు సాధించడం సులభమవుతుందని డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు.నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.సి పాఠశాల విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో సత్తా చాటిన సందర్భంగా విద్యార్థులుకు ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ..విద్యార్థులు రాబోయే పరీక్షల్లో కూడా కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలో చెప్పిన పాఠాలే కుకుండా, తల్లిదండ్రులు



తమ పిల్లలను ఇంటి వద్ద కూడా నిరంతరం చదువుపై దృష్టి సారించేలా చూడాలని ముఖ్యంగా ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల్లోని దాగి ఉన్న సృజానాత్మకతను వెలికి తీసేందుకు ఎంతగానో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. తమ పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థిని తమ ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉంటారని, వారి అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. విద్యార్థులకు సిలబస్లో ఉన్న పాఠాలే కాకుండా, ప్రత్యేక పాఠ్యాంశాలను కూడా జోడించి బోధిస్తున్నామని అన్నారు.అనంతరం పాఠశాల యాజమాన్యనికి విద్యార్థులను ప్రముఖులా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాద్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,శశికల,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, అనూష ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై కమీషనర్ కు పిర్యాదు

అశ్వారావుపేట.నివాస్ న్యూస్ ప్రతినిధి అశ్వారావుపేట మేజర్ పంచాయితీ లో జరిగిన అక్రమ నిర్మాణాలపై మున్సిపాల్టీ గా మారాక కమీషనర్ కు పిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం మున్సిపాల్టీ కమీషనర్ సుజాత కు గుర్రాల చెరువు రోడ్ లో చందన రెసిడెన్స్ లో అపార్ట్ మెంట్ కొనుగోలు దారుడు అయిన పాలడుగుల రమేష్ యజమాని,బిల్డర్ సంక ప్రసాద్ పై పిర్యాదు చేసాడు.


# లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన పోలీసులు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 18**

నారాయణపేట జిల్లా మక్తల్‌లో ఒక కేసు విషయంలో రూ. 20,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన సీఐ జి.చంద్రశేఖర్, ఇద్దరు కానిస్టేబుళు శివ రెడ్డి, నరసింహ

# పీఎం కిసాన్ విశిష్ట గుర్తింపు సంఖ్య అంటే ఏంటి?




**డిల్లి/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 18**

పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ సహా వ్యవసాయ పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదును తప్పనిసరి చేసింది. ఏపీకి చెందిన రైతులు ఫిబ్రవరి 25లోగా పాస్బుక్, 1B, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ సమర్పించి ఇందులో నమోదు కావాలి. అనంతరం రైతులకు కేటాయించే 11 అంకెల విశిష్ట గుర్తింపుసంఖ్య(యూనిక్ కోడ్) ద్వారా ఆయా సీజన్లలో సబ్సిడీలు, రుణాలు, బీమా, కిసాన్ క్రెడిట్ కార్డు వంటి సదుపాయాలు పొందవచ్చు.

# మంగళవారం రోజుప్రయాగ్‌రాజ్‌కు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్



**ప్రయోగ/రాజ్ ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 18**

కుటుంబంతో కలిసి మహా కుంభమేళాకు పవన్

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు..

**నివాస్ న్యూస్ ప్రతినిధి** తంగళ్లపల్లి : అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించే ప్రసక్తి లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ జయంత్ కుమార్ అన్నారు. తంగళ్ళపల్లి మండలం కస్బే కట్కూర్ లో మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా, అనుమతులు లేకుండా మానేరు వాగు నుండి ఇసుక రవాణా చేసి, డంపు చేసిన ఇసుకను తాసిల్దార్ జయంత్ కుమార్ పరిశీలించారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రభుత్వం కఠిన ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు ఆ దిశగా పకడ్బందీ చర్యలు చేపట్టారు.

# వైసీపీ నేతలకు లుకౌట్ నోటీసులు?



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 18**

తిరుమల కల్తీ నెయ్యి సరఫరా కేసులో బోలేబాబా డెయిరీతో పాటు వైష్ణవి, AR డెయిరీ డైరెక్టర్లు, CEO లను సిట్ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వీరిని కస్టడీకి తీసుకుని ప్రశ్నిస్తున్న అధికారులు.. గతంలో టీటీడీలో కీలకంగా వ్యవహరించిన వైసీపీ నేతలు భూమన, వైవీ పాత్రపై స్పష్టమైన ఆధారాలు సేకరించినట్లు సమాచారం. వారు దేశం విడిచి పారిపోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# మేయర్ పై అవిశ్వాసం?



**విశాఖపట్నం జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 18**

మహా విశాఖ నగర పాలక సంస్థ (జి వి ఎం సి) మేయర్ పై అవిశ్వాసం పెట్టాలని కూటమి ప్రజా ప్రతినిధులు, నాయకులు భావిస్తున్నారు. వచ్చే నెల 18వ తేదీకి మేయర్ పదవీకాలం నాలుగేళ్లు పూర్తికానున్నది. ఆ తరువాత అవిశ్వాసం ప్రవేశపెట్టాలని యోచిస్తున్నారు. మేయర్పై అవిశ్వాసం, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికలపై చర్చించేందుకు కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు దసపల్లా హొటల్లో సమావేశమయ్యారు.

# నేడు పార్టీ ఫిరాయింపులపై సుప్రీంలో విచారణ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 18**

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు నేడు (మంగళవారం) సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. బీఆర్ఎస్ పార్టీ బీ ఫారం మీద గెలిచి.. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి మారిన 10 మంది ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. పార్టీ మారిన ఎమ్మెల్యేల భవితవ్యం నేడు తేలనుంది. గత విచారణ సందర్భంగా అనర్హత నిర్ణయం తీసుకోడానికి ఇంకా ఎంత సమయం కావాలని ప్రభుత్వాన్ని సుప్రీం ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

# శివాజీ విగ్రహ ఏర్పాటు కై మెమోరండం




**నివాస్ న్యూస్ ప్రతినిధి** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ మక్తల్ శాసనసభ్యులకు డాక్టర్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి ఆర్థికంగా సహకరించగలరని విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మెమొరం సమర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు కే సత్యనారాయణ గౌడ్. బజరంగ్ దళ్ పాలమూరు జిల్లా సప్తాయిక్ మిలన్ సంయోజక్ పి భీమేష్. ప్రఖండ సంయోజక్ రాహుల్. పట్టణ ప్రముక్ మూర్తి. సహ ప్రముఖ్ రామాంజనేయులు. గోరక్ష ప్రముక్. అక్షయ్. నాగరాజు. నవీన్. శివ. బజరంగ్ దళ్ కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు

# డి.పి.ఓ కాలయాపన వెనుక 'మతలబు' ఏంటి.???

## అన్ని నిజమే ఐతే, అలసత్వం ఎందుకు? అమ్యామ్యాలు ముట్టినట్టా.? ఆశిస్తున్నట్టా.?

**సంగారెడ్డి, ఫిబ్రవరి 18,నివాస్ న్యూస్..**

కాలయాపన, అలసత్వం, అమ్యామ్యాలు మొదలగు పరిస్థితులను పరిశీలించినట్లైతే ఈ ఆరోపణలు అన్ని 'నిజమే' అనే అనుమానాల కు తెరలేపుతున్నవి. సంగారెడ్డి తేదీ 30. 12. 2024 నాడు ప్రజావాణి కార్యక్రంలో జిల్లా కలెక్టర్ అడ్రస్ చేస్తూ ఒక బాధితుడు ప్రజావాణి లో దరఖాస్తును సమర్పించాడు. విషయం లోతుల్లో కి వెళ్లి పరిశీలించినట్టయితే 'అక్రమ నిర్మాణం యొక్క అనుమతులను రద్దు చెయ్యడం గురించి' ప్రజావాణి రసీదు నంబర్.2126 గా గుర్తించడం జరిగినది. సంబంధిత ఈ విషయం పట్ల ఇంతకుముందే తుమ్మనపల్లి గ్రామా కార్యదర్శిని సస్పెండ్ చేసినట్లు తెలిసింది. జిల్లా పంచాయత్ రాజ్ అధికారికి దాదాపుగా పూర్తి విషయ అవగాహన ఉన్నట్టు సుస్పష్టంగా తెలుస్తుంది. అంతేకాకుండా సంబంధిత ప్రజావాణి దరఖాస్తు లో సూచించిన 'సమస్య' పట్ల పూర్తి స్థాయి విచారణ జరిగినట్టు తెలుస్తుంది. ఈ విచారణ లో భాగంగా సంబంధిత ధ్రువీకరణ పత్రాలు నిజనిర్ధారణ పూర్తి కాబడినవి. 'డైరెక్టరేట్ అఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి' స్వయంగా విచారించి వ్రాతపూర్వకంగా పూర్తి స్థాయి రిపోర్ట్ డిపిఓ కి సమర్పించారు. సంబంధిత సమాచారాన్ని క్షుణంగా పరిశీలించిన జహీరాబాద్ డి.ఎల్.పి.ఓ పూర్తి స్థాయి నివేదికను డి.పి.ఓ కి సమర్పించారు. అయినప్పటికీ, గత నెల రోజులలో బాధితుడు నాలుగైదు మార్లు డి.పి.ఓ కు కలిసినట్టు సమాచారం. బాధితుడు కలిసిన ప్రతిసారి 'సమస్య నిజమే అని తేలిపోయింది, ఇంకా అలసత్వం ఉండదు రెండు రోజులలో




ఆర్డర్ చేస్తాను అంటూ డి.పి.ఓ బదులిస్తూనే.. రోజులు దాటవేస్తున్నడే తప్ప ఆర్డర్ చెయ్యడం లేదు అని బాధితుడు అసహనాన్ని, ఆవేదనను వ్యక్తం చేసాడు. అన్ని నిజమే ఐతే, అలసత్వం ఎందుకు? అనే బాధితుడి ప్రశ్నకు జవాబు చెప్పవలసిన బాధ్యత డిపిఓ అధికారిదే. ఈ పరిస్థితిని ఎలా సమర్థించు కుంటారో వేచిచూడాలి. అక్రమదారుడు నుండి 'అమ్యామ్యాలు ముట్టడమే' ఈ అలసత్వానికి ఒక ముఖ్య కారణమని, బాధితుడి నుండి 'అమ్యామ్యాలు ఆశిస్తుండడం' కూడా ఈ అలసత్వానికి రెండొవ ముఖ్య కారణమని తుమ్మలపల్లి గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు. అన్ని నిజమే ఐతే, కాలయాపన ఎందుకు చేస్తున్నారో.? అలసత్వం ఎందుకు వహిస్తున్నారో.? వారి పై ఎవ్వరి ప్రభావం పనిచేస్తుందో.? మొదలగు ప్రశ్నలకు విధి నిర్వహణ ద్వారా కార్యరూపంలో జవాబు చెప్పవలసిన బాధ్యత డి.పి.ఓ కు ఎంతైనా వుంది.

# స్నేహా చికెన్ పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకోండి

**నివాస్ న్యూస్ ప్రతినిధి ఢిల్లీ**

జాతీయ మానవ హక్కుల కమిషన్లో రాచాల ఫిర్యాదు నీరు, జీవనోపాధి మరియు ఆస్తి హక్కు ఉల్లంఘనలకు పాల్పడుతున్న కంపెనీ బాధిత రైతులు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు ఆరోగ్యం మరియు స్వచ్ఛమైన పర్యావరణ హక్కు సైతం ఉల్లంఘన తక్షణమే జోక్యం చేసుకుని విచారణ జరపాలి బీసీ పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రాథమిక హక్కులు, పర్యావరణ చట్టాలు మరియు ప్రజారోగ్య భద్రత విషయంలో తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడుతున్న స్నేహా చికెన్ పరిశ్రమ అరాచకాలపై తక్షణం జోక్యం చేసుకుని మానవ హక్కులను కాపాడాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జాతీయ మానవ హక్కుల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం న్యూఢిల్లీ మానవ్ అధికార్ భవన్లో జాతీయ మానవ హక్కుల కమిషన్ కు స్నేహా చికెన్ పరిశ్రమ అరాచకాలపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్ జిల్లా, అడ్డాకులలో ఉన్న స్నేహ చికెన్ ఇండస్ట్రీస్ తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతుందని, అనధికారిక నీటి వెలికితీత, ప్రభుత్వ భూమి ఆక్రమణ మరియు పర్యావరణ కాలుష్యంతో సహా ఈ పరిశ్రమ యొక్క చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు స్థానిక రైతులు, నివాసితులు మరియు అట్టడుగు వర్గాలకు తీవ్ర కష్టాలను తెచ్చిపెట్టాయన్నారు. బాధిత వ్యక్తులు అనేకసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, స్థానిక అధికారులు ఎటువంటి కఠినమైన చర్యలు తీసుకోలేదని, దీంతో పరిశ్రమ చట్టవిరుద్ధమైన మరియు అమానవీయ పద్ధతులను ఎదేచ్ఛగా కొనసాగిస్తుందని, తద్వారా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించడం, జీవనోపాధి, స్వచ్ఛమైన నీరు మరియు కాలుష్య రహిత వాతావరణం యొక్క ప్రాథమిక హక్కులను ఉల్లాఘించిందని కమిషన్ కు వివరించారు. కాబట్టి, జాతీయ మానవ హక్కుల కమిషన్ ఎన్ హెచ్ ఆర్ సి తక్షణమే జోక్యం చేసుకుని, విచారణ జరిపి, బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడానికి తగిన చర్య తీసుకోవాలని కోరారు.

.నీరు మరియు జీవనోపాధి ఉల్లంఘన

తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో గల శంకర సముద్రం రిజర్వాయర్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా స్నేహా చికెన్ పరిశ్రమ అక్రమంగా నీటిని తీసుకెళ్తూ నీరు మరియు జీవనోపాధి హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతోందని, తాగునీరు, సాగునీరు కోసం రిజర్వాయరుపై ఆధారపడిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఫలితంగా ఈ ప్రాంతంలో పంటలు దెబ్బతినడం, ఆర్థిక నష్టాలు మరియు నీటి కొరత ఏర్పడిందన్నారు. ప్రజా నీటి వనరులను పారిశ్రామికంగా దోపిడీ చేయడం అనేది నీటిపై ప్రాథమిక హక్కును ఉల్లఘించినట్లేనని వివిధ సందర్భాలలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు.

ఆస్తి హక్కు ఉల్లంఘన

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో స్నేహ చికెన్ ఇండస్ట్రీస్ ప్రభుత్వ భూమిని సరైన అనుమతి లేకుండా అక్రమంగా ఆక్రమించి ఆస్తి హక్కు ఉల్లంఘనలకు పాల్పడిందనారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించడం వల్ల పేద, భూమిలేని రైతులకు ప్రభుత్వం



కేటాయించిన భూముల్లో హక్కు లేకుండా పోయిందని, వ్యవసాయ మరియు సామాజిక ప్రయోజనాల కోసం ఉద్దేశించిన భూములను అక్రమంగా ఆక్రమించడంపై రైతులు మరియు స్థానిక నివాసితులు పదేపదే ఆందోళనలు చేపట్టారని, అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించాలని కమిషన్ ను కోరారు.

ఆరోగ్యం మరియు స్వచ్ఛమైన పర్యావరణ హక్కు ఉల్లంఘన

స్నేహ చికెన్ ఇండస్ట్రీస్ శుద్ధి చేయని పారిశ్రామిక వ్యర్థాలు మరియు కాలుష్య కారకాలను సమీపంలోని నీటి వనరులు, నేల మరియు గాలిలోకి విడుదల చేస్తూ ఆరోగ్యం మరియు స్వచ్ఛమైన పర్యావరణ హక్కు ఉల్లంఘనలకు పాల్పడుతోందని, ఇది స్థానిక నివాసితులకు కాలుష్యం మరియు తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. పారిశ్రామిక కాలుష్య కారకాలను నిరంతరం బహిర్గతం చేయడం వల్ల పిల్లలు మరియు వృద్ధులతో సహా స్థానిక నివాసితులు శ్వాసకోశ వ్యాధులు, నీటి ద్వారా వచ్చే ఇన్ఫెక్షన్లు మరియు ఇతర అనారోగ్యాలతో బాధపడుతున్నారన్నారు సరైన వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులను అనుసరించడంలో పరిశ్రమ వైఫల్యం కాలుష్య స్థాయిలను మరింత దిగజార్చిందని, ఆరోగ్యకరమైన మరియు కాలుష్య రహిత పర్యావరణానికి నివాసితుల హక్కును ఉల్లంఘించిందని పేర్కొన్నారు.

న్యాయ హక్కు ఉల్లంఘన

బాధిత రైతులు మరియు గ్రామస్తులు అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ, స్థానిక అధికారులు స్నేహ చికెన్ ఇండస్ట్రీస్‌పై ఎటువంటి చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని, చట్టపరమైన ఆశ్రయం మరియు న్యాయం కోసం నివాసితుల హక్కును అధికారులు ఉల్లంఘించారన్నారు. పరిశ్రమ సరైన పర్యావరణ అనుమతులు, నీటి అనుమతులు మరియు భూ వినియోగ ఆమోదాలు లేకుండా కార్యకలాపాలు కొనసాగిస్తూ దోపిడీ చేస్తుందన్నారు. స్థానిక అధికారుల తీరుపై మానవ హక్కుల విచారణను నిర్వహించడంతో పాటు బాధ్యతాయుతమైన అధికారులను జవాబుదారీగా ఉంచి, బాధిత వ్యక్తులకు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కావున స్నేహ చికెన్ పరిశ్రమకు వల్ల జరిగిన పర్యావరణ మరియు మానవ హక్కుల ఉల్లంఘనలపై తక్షణ విచారణ జరిపి సంస్థ యొక్క చట్టవిరుద్ధమైన పద్ధతుల కారణంగా ప్రజల ఆరోగ్యం మరియు జీవనోపాధికి ప్రమాదం ఏర్పడిన బాధిత రైతులు, కార్మికులు మరియు నివాసితులకు పునరావాసం మరియు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ కు విన్నవించారు.

# కూలీల సంఖ్యను పెంచాలి..

**నివాస్ న్యూస్ ప్రతినిధి** అశ్వారావుపేట : కూలీల సంఖ్యను పెంచడంతో పాటు మునగ సాగును ప్రోత్సహించాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఎంజీ ఎన్ఆర్ ఈజీఎస్ ఏపీఓ రామచంద్రరావుకు సూచించారు. మంగళవారం మండలం లోని రామన్నగూడెం, మల్లయిగూడెం, అనంతరం, గాండ్లగూడెం బచ్చువారిగూడెం, వినాయకపురం లలో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులు, మునగ సాగును వారిరువురు పరిశీలించారు. ఉపాధి కూలీలు హాజరు పెంచడంతో భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ బరోసా కలిగే



అవకాశం ఉందని, మునగ సాగు ప్రోత్సాహంతో సన్నచిన్నకారు రైతులకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడం లో స్థానిక సిబ్బంది కృషి చేయాలని అన్నారు. వారి వెంట ఆయా పంచాయితీల కార్యదర్శులు, సాంకేతిక సహాయకులు, క్షేత్రస్థాయి సహాయకులు ఉన్నారు.

## 20,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ మక్తల్ సీఐ కానిస్టేబుళ్లు




నివాస న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఏసీబీ వాలలో సీఐ కానిస్టేబుల్ పడిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది పోలీసుల వివరాల ఒక కేసు విషయంలో మక్తల్ సీఐ చంద్రశేఖర్ కానిస్టేబుళ్లు శివారెడ్డి నరసింహులు 20000 లంచం తీసుకుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండుగా పట్టుకున్నారు మహబూబ్నగర్ ఏసిబి డిఎస్పి బాలకృష్ణ వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు అలాగే వారి ఇంట్లో కూడా సోదాలు నిర్వహిస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సర్టిఫికెట్లు ఇవ్వని కాలేజీలపై జె ఎన్ టి యూ కొరడా




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 18**

హైదరాబాద్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వర్సిటీ అఫిలియేటెడ్, అటానమస్ ఇంజనీరింగ్, మేనేజ్మెంట్ కళాశాలలపై కొరడా ఝుళిపించేందుకు జె ఎన్ టి యు సన్నద్ధమైంది. తాజాగా గోకరాజు గంగరాజు కళాశాలకు యూనివర్సిటీ అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సర్టిఫికెట్లు ఇవ్వని కాలేజీలపై విద్యార్థులు జె ఎన్ టి యు వెబ్సైట్ పోర్టల్ నుంచి కానీ, పీఏ టూ రిజిస్ట్రార్క ఇ-మెయిల్ ద్వారాగానీ ఫిర్యాదు చేయవచ్చన్నారు.

## "మనలో నిగూఢంగా దాగివున్న ప్రతిభను వెలికితీసిన నాడే గుర్తింపు లభిస్తుంది":ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భూపతిరాజు శ్రీనివాసరాజు!

### ఘనంగాఐకానిక్ మోడల్ ఆఫ్ ది ఇయర్-2025"ఆవిష్కరణ

**గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 18**

ఈ సకల చరాచర సృష్టికి మూలమైన ఆ దైవం మనల్ని సృష్టించినప్పుడే ఎంతో విశిష్టత కలిగిన సుగుణాలను ప్రతీ ఒక్కరికీ ప్రసాదించడం జరిగిందని,అంతేకాకుండా మనలో నిగూఢంగా దాగివున్న కళలను వెలికితీసిననాడే ఈ సమాజం మనల్ని అపారమైన ప్రతిభావంతులుగా గుర్తిస్తుందని' 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు ఫిల్మ్ టీవీ ఇండస్ట్రీ అసోసియేటెడ్ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్"వ్యవస్థాపక అధ్యక్షులు,ప్రముఖ సంఘసంస్కర్త భూపతిరాజు శ్రీనివాసరాజు అన్నారు, గాజువాక నియోజకవర్గంలోనున్న మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)87వ వార్డు పరిధిలో ఉన్న డీ మార్ట్ దగ్గరున్న ఫెడరేషన్ ప్రధాన కార్యాలయంలో"ఎం ఈవెంట్స్"నిర్వాహకులు మెర్సీ మచ్చ ఆధ్వర్యంలో ఏప్రిల్ 25వ తేదీన నిర్వహించనున్న"ఐకానిక్ మోడల్ అఫ్ ది ఇయర్-2025"గోడ పత్రిక(పోస్టర్)ను ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భూపతిరాజు శ్రీనివాసరాజు అమృత హస్తాల మీదుగా ఆహ్లాదకరమైన వాతావరణంలో అంగరంగ వైభవంగా ఆవిష్కరించారు, అనంతరం జరిగిన సమావేశంలో రంగస్థల,చలనచిత్ర కళాకారులు,మోడల్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ మహా విశాఖ నగరం వేదికగా ఏప్రిల్ 25వ తేదీన నిర్వహించనున్న"ఐకానిక్ మోడల్ ఆఫ్ ది ఇయర్ -2025"గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రశంస పత్రాలతో పాటు సినిమాలో




నటించడానికి అవకాశం కల్పించడం జరుగుతుందని సభికుల హర్షధ్వానాల మధ్య సగౌరవంగా తెలియజేశారు,ఈ మహత్తరమైన వేడుకలో సుప్రసిద్ధ సినీ గేయ రచయిత్రి,ఏయూ తెలుగు విశ్రాంత ప్రొఫెసర్,ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జాలాది విజయ,"కళా తృష్ణ"అధినేత,సీనియర్ నటులు"లవ్లీ హీరో"ఉపాధ్యక్షులు రవితేజ,ప్రధాన కార్యదర్శి పులగపూరి ఆశాలత,ముఖ్య సలహాదారులు పెనుమత్స శ్రీనివాస రాజు,భాష్యం త్రినాధ్,రవి బాబు,మేకప్ యూనియన్ అధ్యక్షులు కే మారుతీ,సినీ నటులు పొట్టి మూర్తి,కండేపల్లి ఆమని,పార్వతి, మోడల్స్ మల్లేశ్వరి,సంజన, అజయ్,శశి,త్రినాధ్, పవన్,సిద్దు,మహిళలు,గృహిణులు,యువతీ యువకులు, కళాకారులు,మోడల్స్,ఫెడరేషన్ ప్రతినిధులు,సభ్యులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో రాత్రి బస చేసిన కలెక్టర్..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అచ్చంపేట : అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ నిద్ర చేశారు. అంతకంటే ముందు పదో తరగతి విద్యార్థులకు గణితం బోధించారు. వచ్చే పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కామన్ ఫుడ్ మెనూ వచ్చిన తర్వాత మెస్ ఛార్జీలు 40 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. పిల్లలకు చదువులు ఎలా చెబుతున్నారు?, భోజనం నాణ్యత ఎలా ఉంది?, వసతులను పర్యవేక్షించడానికే అధికారులు రాత్రి పాఠశాలలోనే నిద్ర చేశారు. జిల్లాలో విరివిగా తనిఖీలు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు. విద్యార్థుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే అడిగి తెలుసుకుంటామన్నారు. విద్యార్థులతో కాసేపు సరదాగా గడిపి, వారి బాగోగులను తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్య ఒక్కటే ప్రధాన మార్గమని విద్యార్థులకు సూచించారు.



కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

## బాబా డెంబ్ దగ్గర భారీ అగ్ని ప్రమాదం..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్ : బాబా డెంబ్ ప్రాంతంలో మళ్లీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా చెలరేగిన మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్ సిటీలో ఈ బాబా డెంబ్ ఏరియా ఉంది. బాబా డెంబ్ సరస్సు పక్కనున్న అటవీ ప్రాంతంలో ఈ మధ్య తరచూ అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆ క్రమంలోనే ఇవాళ మరోసారి అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక



సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉందని అధికారులు చెప్పారు. కాగా ఆ ప్రాంతంలో తరచూ అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## తూప్రాన్ లో 92 బైకులు, 5 ఆటోలు సీజ్ ..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

తూప్రాన్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో డిఎస్పి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో కార్టన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్టన్ సెర్చ్ నిర్వహించామన్నారు. అందులో భాగంగానే తూప్రాన్ సిఐ రంగకృష్ణ,స్థానిక ఎస్సై జి.శివానంద తో పాటు 8 మంది ఎస్ఐలు,105 మంది కానిస్టేబుల్ తో సహా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు చేరుకొని, సరైన ధ్రువపత్రాలు లేని 92 బైకులు,5 ఆటోలను సీజ్ చేశామన్నారు. ఇందులో 8 బైకులకు నంబర్ ప్లేట్లు లేనివగా గుర్తించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను రోడ్లపై నడపరాదని, ఒకవేళ ధ్రువపత్రాలు లేని వాహనాలు రోడ్లపై నడిపిన కారణంగా ప్రమాదాలు జరిగిన సందర్భంలో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని డిఎస్పి వెంకటరెడ్డి హెచ్చరించారు. ఈ కార్టూన్ సెర్చ్లోసీఐ రంగకృష్ణ, తూప్రాన్ ఎస్ఐ జి.శివానందం, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్, వెల్దుర్తి ఎస్ఐ రాజు, శివ్వంపేట



ఎస్సై మధుకర్ రెడ్డి, కౌడిపల్లి ఎస్ఐ రంజీత్ రెడ్డి, తూప్రాన్ ఎస్ఐ 2 యాదగిరి, చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, నార్సింగ్ ఎస్ఐ అహ్మద్, పోలీస్ కానిస్టేబుల్ లో సిఆర్పిఎఫ్, బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అందుబాటులోకి క్యాన్సర్ టీకా: కేంద్రమంత్రి జాదవ్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్ : మహిళలను ప్రభావితం చేస్తున్న క్యాన్సర్‌ను ఎదుర్కొనేందుకు మరో ఐదారు నెలల్లో టీకా అందుబాటులోకి రానుందని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ వెల్లడించారు. అయితే, ఈ టీకా వేసుకోవడానికి 9 నుండి 16 ఏళ్ల లోపు వయస్సు ఉన్న బాలికలు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ టీకాపై పరిశోధనలు పూర్తి కావొచ్చాయని, ట్రయల్స్ కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, దేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోందని, ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్రం చర్యలు




తీసుకుంటోందన్నారు. ముప్పై ఏళ్లు పైబడిన మహిళలకు ఆసుపత్రుల్లో స్క్రీనింగ్ నిర్వహిస్తారని తెలిపారు. వ్యాధిని గుర్తించేందుకు డే-కేర్ క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని రద్దు చేసినట్లు తెలిపారు. త్వరలో అందుబాటులోకి రానున్న ఈ టీకా రొమ్ము, నోటి, గర్భాశయ క్యాన్సర్లను నియంత్రిస్తుందని కేంద్రమంత్రి తెలిపారు.

## కంది రైతులపై కేంద్రం వివక్ష ..

**నివాస్ న్యూస్ ప్రతినిధి :**

హుస్నాబాద్ : కంది పంట సాగు చేసి కందులను అమ్ముకుంటున్న రైతుల పై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మండిపడ్డారు. మంగళవారం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కందులను మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా కొనుగోలు చేస్తూ ఎకరానికి మూడు క్వింటాళ్ల 30 కేజీలు కొనుగోలు చేస్తుందన్నారు. దీంతో పంట దిగుబడి ఎక్కువ వచ్చిన రైతులు దళారులకు అమ్మే పరిస్థితి నెలకొందన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా ఎకరానికి ఏడు క్వింటాళ్లు కొనుగోలు చేయాలని ఎన్నోసార్లు కలెక్టర్ కు విన్నవించామని తెలిపారు. కంది రైతులకు ఆన్లైన్ సమస్యలు, ఎకరానికి మూడు క్వింటాళ్ల 30 కేజీల కొనుగోలు నిబంధనలు పెట్టి రైతులను కేంద్ర ప్రభుత్వం ఇబ్బందుల గురి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున కేంద్ర ప్రభుత్వ మంత్రులు స్పందించాలన్నారు. రైతులకు కొనుగోలు చేయుటకు రిజిస్ట్రేషన్ కాకపోతే తాత్కాలికంగా రిజిస్ట్రేషన్ చేయిస్తామని రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదని అన్నారు. ఈ సమావేశంలో సింగిల్ విండో



చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, డైరెక్టర్లు తనకు ఆంజనేయులు, తేరాల మారుతి పోతుగంటి బాలయ్య డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పట్టా పాస్ బుక్ సృష్టించి ఇనాం భూమిని కబ్జా చేస్తున్నారు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నర్సాపూర్ : నర్సాపూర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామం సమీపంలోని కొత్తచెరువు సమీపంలో ఉన్న 63 సర్వేనెంబర్ లో గల 25 ఎకరాల మూడు గుంటల భూమిని, హైదరాబాద్ కు చెందిన ఓ వ్యక్తి దొంగ పాసుబుక్కులు సృష్టించి కబ్జా చేశాడని గ్రామస్తులు ఆరోపించారు ప్రస్తుతం ఆ భూమిని పోలీసుల సహకారంతో చదును చేస్తున్నాడని వారు అన్నారు. తమ గ్రామానికి చెందిన ఇనాం భూమిని ఎలా కబ్జా చేస్తావని తమ్ము అడిగితే పోలీసుల చేత భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వారు తెలిపారు. హైదరాబాద్ చెందిన వ్యక్తికి తమ గ్రామానికి చెందిన కొందరు వతస్సు పలుకుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు కలగజేసుకొని తమ గ్రామానికి చెందిన ఇనాం భూమిని కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాజు, యాదయ్య, నర్సింలు, రాములు, నాగరాజు, రమేష్, అంజయ్య, నాగరాజు ,రాములు, కిష్టా గౌడ్, గణేష్, నరేష్ తదితరులు ఉన్నారు.

## మేడారంలో రేపు తిరుగువారం పండుగ



**నివాస్ న్యూస్ ప్రతినిధి** తాడ్వాయి : తెలంగాణ కుంభమేళాగా మినీ జాతర ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అత్యంత ఘనంగా ఈ సంవత్సరం నిర్వహించిన విషయం తెలిసిందే. మేడారం మినీ జాతర ముగిసిన తర్వాత రేపు బుధవారం జాతరలో భాగంగా సమ్మక్క సారలమ్మ పూజారులు తిరుగువారం పండుగను ఘనంగా నిర్వహించనున్నారు.

## పాఠశాలకు వాటర్ ప్లాంట్ వితరణ



**నివాస్ న్యూస్ ప్రతినిధి** పెద్దవంగర : మండలంలోని ఉప్పరగూడెం ప్రాథమికోన్నత పాఠశాలకు దాతలు వేముల బిక్షపతి, వేముల వెంకన్న, వేముల ప్రభాకర్ వారి తండ్రి రామస్వామి జ్ఞాపకార్థం రూ. 20 వేల విలువచేసే వాటర్ ప్లాంట్, పాఠ్య సామాగ్రిని వితరణ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ వర్ధన్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా దాత వెంకన్న మాట్లాడుతూ.. మా తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు వాటర్ ప్లాంట్, పాఠ్య సామాగ్రిని వితరణ చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకొని, ఇతరులకు తోచిన రీతిలో సహాయం చేయాలన్నారు. విద్యార్థులు కష్టపడి, ఇష్టంతో చదివి, పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు.

## ఘనంగా ఉషా దయాకర్ రావు జన్మదిన వేడుకలు

**నివాస్ న్యూస్ ప్రతినిధి** పెద్దవంగర : ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఉషా దయాకర్ రావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్ తో కలిసి మాట్లాడుతూ.. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఉషా దయాకర్ రావు దంపతుల జీవితం ప్రజా సేవకే అంకితం అన్నారు. వారు రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలకు అన్ని విధాల అండగా నిలవాలని ఆకాంక్షించారు.

## ప్రశాంతంగా ముగిసిన మిట్టగుడిపాడు గ్రామ తిరునాళ్ల... మిట్ట గుడిపాడు లో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభ..



రెంటచింతల నివాస్ న్యూస్ ప్రతినిధి రెంటచింతల, (ఫిబ్రవరి18) : ఫ్యాక్షన్ గ్రామంగా పోలీసు రికార్డుల్లోకెక్కిన మిట్టగుడిపాడు గ్రామ తిరునాళ్ల ప్రశాంతంగా ముగిసింది. శివాలయం మరియు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాల్లో స్వామి వార్ల కళ్యాణాలను వేద పండితుల మంత్రోచ్చాటనల నడుమ ఘనంగా జరిపారు. భారీగా అన్నదానం చేశారు. పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో జనం వచ్చారు. రాత్రి వేళ టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాలుగు విద్యుత్ ప్రభలు ప్రత్యేక ఆకర్షణగా ఉండడంతో పాటు చూపరులను విశేషంగాఆకర్షించాయి.ఒక్కో విద్యుత్ ప్రభ ఏర్పాటుకు రూ.2.72 లక్షలతో పాటు పాట కచేరి ఖర్చు అదనం.. చాలా సంవత్సరాల తరువాత టీడీపీ శ్రేణుల లో ఆనందం కనిపించింది. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక పూజలు సోమవారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గ్రామానికి చేరుకుని శివాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పల్నాడు ప్రశాంతంగా వుండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి స్వాగతం పలికిన వారిలో టీడీపీ మండల అధ్యక్షులు, అబ్బిరెడ్డి, సర్పంచ్ గొట్టం ప్రమీల గురవారెడ్డి, మల్లారెడ్డి తదిత రులున్నారు.

## విద్యార్థుల కోసం ఆధార్ సెంటర్ ఏర్పాటు ఎంపీడీవో



విడవలూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 18 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం వావిళ్ళ గ్రామం వావిళ్ళ గిరిజన కాలనీ నందు ఆధార్ సెంటర్ ను (19-02-2025)ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అధికారి పి నగేష్ కుమారి మంగళవారం ప్రకటన తెలిపారు కావున పాఠశాల మరియు అంగన్వాడి పిల్లలు ఆధార్ నమోదు, జరుగు తుందని ఫోన్ నెంబర్ లింకింగ్, చిరునామా మార్పులు, వేలు ముద్రలు అప్డేట్ చేసుకోవాలని కోరారు

## ఉద్యోగ, వేతన భద్రత కల్పించాలి



నివాస్ న్యూస్ ప్రతినిధి ఏలూరు : మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించి వారికి ఉద్యోగ, వేతన భద్రత కల్పించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు సమస్యల పరిష్కారం కోరుతూ దశలవారి ఆందోళన కార్యక్రమంలో భాగంగా స్థానిక నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్కు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల వేతనాల చెల్లింపు, పనుల నిర్వహణ పూర్తి బాధ్యతలు మున్సిపల్ శాఖకే ఉండాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్ కంపెనీ/ఏజెన్సీలకు అప్పగించే ఆలోచన విరమించాలన్నారు. అవుట్సోర్సింగ్ పారిశుధ్య ఇంజినీరింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలని కోరారు. ఇంజినీరింగ్ కార్మికుల వేతనాల పెంపునకు గత సమ్మెలో నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచి ఇవ్వాలన్నారు. జనాభా ప్రతిపాదికన కార్మికులను పెంచాలన్నారు. ఇంజినీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు గుర్తింపచేయాలని కోరారు. సంవత్సర కాలంగా అపరిష్కృతంగా ఉన్న మరణించిన, రిటైర్మెంట్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని, లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగర యూనియన్ సభ్యులు దొడ్డికార్ల నాగబాబు, యలగాడ శివకుమార్, దుర్గారావు, మరియదాసు, ప్రసాద్, నాగబాబు, కిషోర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో జ్ఞానజ్యోతిని వెలిగిద్దాం. భావి పౌరులుగా తీర్చి దిద్దుదాం.



ఆలమూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 18. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు చిన్నారుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసి జ్ఞానమనే జ్యోతిని వెలిగించడం ద్వారా భావి భారతంలో అత్యుత్తమ పౌరులుగా తీర్చి దిద్దుదామని ఎంపిడిఓ ఏ రాజు అన్నారు. ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆరు రోజుల జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులను మండల విద్యాశాఖ అధికారులు భమిడిపాటి అప్పాజీ, ఎస్వీ సుబ్బరాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ లో శిక్షణ పొందిన ఐసీడీఎస్, విద్యాశాఖ అధికారులు టీఎస్వీ నాగలక్ష్మి, వై.అరుంధతి తదితరులు మండలంలోని 76 కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలకు బాల్య ఆరంభ దశ విద్యా విధానం ఆవశ్యకతను వివరించారు. అంగన్వాడీ దశ నుంచే చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించి ఆటపాటలలో శిక్షణ ఇచ్చి తెలుగు భాషపై మమకారం, మక్కువ సాధించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. అంగన్వాడీ లోని చిన్నారుల అభ్యున్నతి కోసం గ్రామాల్లో త్వరలో ప్రారంభమయ్యే ఫౌండేషన్ స్కూల్స్ ఏర్పాటు జరుగుతుందన్నారు. ప్రీ స్కూల్ దశ నుంచి ప్రైమరీ, హైస్కూల్, కాలేజీ దశ వరకూ చక్కని విద్యను అందించేందుకు ఈశిక్షణ తోడ్పాటును అందిస్తుందన్నారు.చిన్నారులకు బాల్య దశ నుంచే అల్లారు ముద్దగా పెంచి చక్కని విద్యను భోధించే అవకాశం అంగన్వాడీ లకు దక్కుతుందని వారు కొనియాడారు.ఉపాధ్యాయులు ఎంవీవీ రామరాజు,ఏ వెంకటేశ్వరరావు, ఎం.వీర్రాజు పాల్గొన్నారు.

## పట్టణంలోని పలువార్డులలో స్ప్రేయింగ్, పారిశుద్ధ్య పనులు వేగవంతం : కమిషనర్ శ్రావణ్ కుమార్



కావలినివాస్ న్యూస్ ప్రతినిధి కావలి : మంగళవారం రోజున కావలి పట్టణ పరిధిలోని వార్డు నెం.5,6,12,13,14 నందు పరిసర ప్రాంతాలలో ప్రస్తుత పరిస్థితులలో ప్రజలకు దోమల బెడల నియంత్రణకై కావలి పురపాలక సంఘ పారిశుద్ధ్య విభాగము వారు కాలువల యందు స్ప్రేయింగ్ చేయుట జరిగినదని కమిషనర్ తెలియచేసారు. అదే విధముగా వార్డు నెం. 16,33,28 వార్డుల యందు గ్యాంగ్ వర్కు చేయుట జరిగినది. గత వారం రోజులనుండి పారిశుద్ధ్యవిభాగం వారు వేగవంతంగా పనులు చేస్తున్నారు అని కమిషనర్ శ్రవణ్ కుమార్ తెలియజేశారు

## 100 కేజీల గంజాయి స్వాధీనం నిందితులు అరెస్ట్

### గంజాయి తరలించింది పాత నేరస్తులే



కందుకూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 18:- విశాఖపట్నం నుండి తమిళనాడు వైపు తరలిస్తున్న 100 కేజీల గంజాయిని కందుకూరు సీఐ కె వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉలవపాడు ఎస్సై అంకమ్మరావు తమ సిబ్బందితో సోమవారం పట్టుకోవడం జరిగిందని కందుకూరు డిఎస్పి సిహెచ్ వి. బాలసుబ్రమణ్యం తెలిపారు. మంగళవారం కందుకూరు డిఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశంలో డీఎస్పీ సి.హెచ్.వి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ పోలీసులకు రాబడిన సమాచారం మేరకు ఉలవపాడు లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా మహేంద్ర వాహనంను పోలీసు సిబ్బంది ఆపడానికి ప్రయత్నించగా వారు వాహనాన్ని ఆపకుండా వెళ్లడంతో సిబ్బంది వెంబడించి ఇద్దరు నిందితులను పట్టుకున్నారని, మరొకరు పారిపోయారని తెలిపారు. పట్టుకున్న వ్యక్తులను విచారించగా ఒరిస్సాలో గంజాయి కొని తమిళనాడుకు తరలిస్తున్నారని వీరికి తమిళనాడుకు చెందిన వ్యక్తి రూట్ మ్యాప్ ఇవ్వటం జరుగుతుందని వారు ఇచ్చిన ప్రకారం ఈ గంజాయిని కావలి వరకు చేరుస్తామని ఆ తరువాత వారు ఇచ్చిన రోడ్డు ప్రకారం తమిళనాడుకు చేరుస్తామని ముద్దాయిలు చెప్పడం జరిగిందన్నారు. పట్టుకున్న వ్యక్తులు పాత నేరస్తులేనని వారిపై గూడూరులో రెండు కేసులు ద్రాక్షాపల్లిలో ఒక కేసు ఉందని మొత్తంగా మూడు కేసులు వారిపై ఉన్నాయని ఆయన తెలిపారు. గంజాయితోపాటు వాహనాన్ని మూడు సెల్ఫోన్లను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు గంజాయి పై నిగా పెట్టడం జరిగిందని అందులో భాగంగా పాత నేరస్తుల కదలికల ఆధారంగా పట్టుకున్నామని ఆయన తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ సుమారు 1,75,000 ఉంటుందని ఆయన తెలిపారు. ఎంతో చాకచక్యంతో గంజాయిని పట్టుకున్న కందుకూరు సిఐకె వెంకటేశ్వరరావు ఉలవపాడు ఎస్సై అంకమ్మరావు, పోలీసు సిబ్బందిని

## నేడు లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు కలాం ప్రకాశం ఆధ్వర్యంలో మోడ్రన్ ఐ హాస్పిటల్ అండ్ రీసర్చ్ సెంటర్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య పరీక్షలు

నివాస్ న్యూస్ ప్రతినిధి నేడు లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు కలాం ప్రకాశం ఆధ్వర్యంలో మోడ్రన్ ఐ హాస్పిటల్ అండ్ రీసర్చ్ సెంటర్ వారి సహకారంతో స్థానిక ట్రినిటీ హైస్కూల్ నందు 250 విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు చేయడం జరిగిందని క్లబ్ ప్రెసిడెంట్ చిట్టిబాబు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ చిట్టిబాబు మాట్లాడుతూ తమ క్లబ్ విద్య మరియు వైద్య సేవలను పేదలకు మరియు అవసరార్థులకు అందజేయడంలో ప్రకాశం మరియు గుంటూరు జిల్లాలో అన్ని క్లబ్బుల కంటే ముందు స్థానంలో ఉందని తెలిపారు ఈ కార్యక్రమానికి ట్రినిటీ హైస్కూల్ కరస్పాండెంట్ లయన్ కొప్పోలు సురేష్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా వ్యవహరి ంచడం జరిగింది. ఈ




కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ లయన్ డాక్టర్ షాకీర్ క్లబ్ ట్రెజరర్ లయన్ దాసరి కరుణాకర్ సభ్యులు మల్లికార్జున రెడ్డి, మోడ్రన్ కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## లండన్ లోని ప్రాచీన అమరావతికి చెందిన శిల్ప సంపదను తెప్పించండి


అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి ముఖ్యమంత్రి చంద్రబాబుకు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ కు విజ్ఞప్తి ముఖ్యమంత్రి కార్యదర్శి కార్తికేయ మిశ్రాకు వ్యక్తిగతంగా కలిసి వినతిపత్రం అందజేసిన అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు అమరావతి శిల్ప సంపదకు ప్రపంచవ్యాప్తంగా ఎనలేని ఖ్యాతి చెన్నై ఎగ్మోర్ మ్యూజియంలో అతి ముఖ్యమైన 500 శిల్పాలు కలవు కలకత్తా ఇండియన్ మ్యూజియం, ఢిల్లీ నేషనల్ మ్యూజియం, హైదరాబాద్ మ్యూజియం, జర్మనీ అమెరికాలో కూడా అమరావతి శిల్ప సంపద నవ్యాంధ్ర నూతన రాజధాని అమరావతికి వాటిని తెప్పించాలి 1885 లోనే బ్రిటిష్ వారు అమరావతి నుంచి మద్రాసు కు తీసుకొచ్చారు భావితరాలుకు ఆ సంపదను చూసే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలి మన అమరావతి సంపద మనవద్దనే ఉండాలి డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఈ రోజున వెలగపూడి సచివాలయంలో ముఖ్య మంత్రి చంద్రబాబు కార్యదర్శి కార్తికేయ మిశ్రా ను కలిసి వినతి పత్రమును ఇచ్చిన అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు అమరావతి శాతవాహనులు, బౌద్ధులు, జైనులు, హిందువులకు పవిత్ర స్థలం సాక్షాత్తు గౌతమ బుద్ధుడు కాలచక్ర ప్రవచనం చేసిన పుణ్యస్థలం అంతటి గొప్ప ప్రాంతానికి చెందిన అద్భుత కళాఖండాలు శిల్పాలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నాయి బ్రిటిష్ వారు అమరావతి శిల్ప సంపదను అద్భుత కళాఖండాలను తొలుత అమరావతి నుంచి మద్రాస్ కు అక్కడ నుంచి లండన్ కు తీసుకువెళ్లారు లండన్ లోని బ్రిటిష్



మ్యూజియంలో అమరావతి గ్యాలరీ నెంబర్ 33 ఏ లో భద్రంగా మన శిల్పసంపద ప్రదర్శనలో ఉంచారు సుమారు 100 పైగా అద్భుతమైన అతి ప్రాచీనమైన కళాఖండాలు లండన్ మ్యూజియంలో ఉన్నాయి వాటిని మన దేశానికి తెప్పిచ్చి మన సంపద మన అమరావతి రాజధానిలో ఒక అంతర్జాతీయ స్థాయి మ్యూజియం ఏర్పాటు చేసి అందుట్లో ప్రదర్శనగా ఉంచితే భావితరాలు చూసే అవకాశం ఉంటుంది కొన్ని శిల్పాలు అమెరికాలో కొన్ని శిల్పాలు జర్మనీలో కూడా ఉన్నాయి కొన్ని శిల్పాలు ఢిల్లీ మ్యూజియంలో కొన్ని శిల్పాలు కలకత్తా మ్యూజియంలో ఉన్నాయి వెలకట్టలేని సంపద అమరావతి సొంతం దాదాపు 500 అద్భుత కళాఖండాలు చెన్నైలోని ఎగ్మోర్ మ్యూజియంలో మ్యూజియంలో గౌతమ బుద్ధుని పాదుకలు, సింహాలు, పూర్ణ ఘట్టాలు, అమరావతి స్తూపం స్లాబ్ మరియు ముఖ్యమైన స్లాబులు ఉన్నాయి అమరావతికి చెందిన అద్భుత శిల్ప సంపద ప్రపంచంలో ఎక్కడా ఉండదు అని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు అన్నారు గతంలో 2014 చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐ వై ఆర్ కృష్ణారావును నేను కలిసి వినతిపత్రమును ఇచ్చాను అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నా వినతిపత్రంకు స్పందించి లండన్ వెళ్లి బ్రిటిష్ మ్యూజియంలో అమరావతి శిల్ప సంపదను చూసి ఆంధ్రప్రదేశ్ కు వచ్చి క్యాబినెట్ మీటింగ్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లారు స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకున్నారు తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూడా నేను వినతిపత్రం ఇచ్చాను స్పందించిన ముఖ్యమంత్రి లండన్ కు వెళ్లి బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న అమరావతి గ్యాలరీని సందర్శించి అమరావతికి శిల్ప సంపదను తీసుకువస్తానని హామీ ఇచ్చారు తరువాత ప్రభుత్వం శిల్ప సంపదను రప్పించే దానికి ప్రయత్నం చేసినా సమయాభావం వల్ల వీలుపడలేదు మరలా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చినందువలన ఈరోజున వినతిపత్రాన్ని ఇచ్చాను ముఖ్యమంత్రి కార్యదర్శి కార్తికేయ మిశ్రా వినతి పత్రాన్ని పరిశీలించారు తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్ కేంద్ర మంత్రిత్వ శాఖ లతో మాట్లాడి మన అమరావతి అపురూప ప్రాచీన శిల్ప సంపదను తెప్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు

## ఈతముక్కల గ్రామం వివాహ కార్యక్రమంలో ప్రత్యేక అతిధిగా పాల్గొన్న డాక్టర్ మాదాసి వెంకయ్య

సింగరాయకొండ.నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 18 ప్రకాశం జిల్లా ఒంగోలు నియోజక వర్గం పరిధిలోని కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామంలో ఉన్న వెంకటరమణ కళ్యాణ మండపంలో గౌన్య బేగం రాకేష్ ల నూతన వధూవరుల వివాహ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ఇరుపక్షాల కుటుంబ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ప్రకాశం జిల్లా కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ సమన్వయకర్త పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ కార్యక్రమంలో ఇరు కుటుంబాలకు సంబంధించిన నూతన వరుడు నూతన వధువులను ప్రత్యేకంగా డాక్టర్ మాదాసి వెంకయ్య వారిపై అక్షంతలు వేసి మనస్ఫూర్తిగా దీవించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మాదాసి వెంకయ్యను అతిథులు ఆయన్ని ప్రత్యేకంగా పలకరించుకొని



యోగక్షేమాలు తెలుసుకున్నారు ఎన్నో పనులు ఉన్నప్పటికీ వాటిని సైతం లెక్కచేయకుండా నూతన వధూవరుల వివాహ పత్రిక ప్రత్యేక ఆహ్వానం మేరకు డాక్టర్ మాదాసి వెంకయ్యని ఈ నూతన పెండ్లి దంపతుల కార్యక్రమానికి డాక్టర్ మాదాసి వెంకయ్యని ప్రత్యేకంగా ఆహ్వానించడం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మనస్ఫూర్తిగా డాక్టర్ మాదాసి వెంకయ్య పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనాప్పటికీ ఈతముక్కల గ్రామములోని వెంకటరమణ కళ్యాణ మండపములో జరిగిన నూతన వధూవరుల వివాహ కార్యక్రమానికి డాక్టర్ మాదాసి వెంకయ్య తో పాటు ఆయన వెంట అభిమానులు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరైనారు అనంతరం నూతన వధూవరులకు ఇరుపక్షాల కుటుంబ సభ్యులు డాక్టర్ మాదాసి వెంకయ్యతో కొద్దిసేపు ముచ్చడించినారు డాక్టర్ మాదాసి వెంకయ్యను ప్రతి ఒక్కరు ఆప్యాయంగా పలకరించినారు

## ప్రతి మంగళవారం ఫిజియోథెరపి కార్యక్రమం

లేపాక్షి (అనంతపురం) :నివాస్ న్యూస్ ప్రతినిధి లేపాక్షి మండలం కేంద్రం లోని స్థానిక యమ్ ఆర్ సి కార్యాలయం లో ప్రతి మంగళవారం నాడు మానసిక అనారోగ్యం తో ఉన్న విద్యార్థులకి ఫిజియోథెరపి ద్వారా చికిత్స లు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అని మండల విద్యా అధికారి నాగరాజు నాయక్ తెలిపారు. ఇప్పటి వరకు మండలం లో 109మంది విద్యార్థుల కూడా ఫిజియోథెరపి చేయడం జరుగుతుంది అని అన్నారు.మానసికంగా ఎదుగుదల లేని విద్యార్థులకూ వికలాంగుల కు వారు తినే ఆహారం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో యమ్ ఈ ఓ 2 కుళ్లాయప్ప, పిజియో తెరేపిస్ట్ రంగరాజు, ఐ ఈ ఆర్ పి నరసమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏనుగుల ఊరేగింపులో హమాస్ నేతల ఫోటోలు

కేరళ,నివాస్ న్యూస్ ప్రతినిధి కేరళలోని పాలక్కడ్‌లో గత ఆదివారం జరిగిన త్రిథాల సాంస్కృతిక ఉత్సవం మరోసారి వివాదాస్పదం అయింది. ఇందుకు హమాస్ నాయకుల ఫోటోలను పట్టుకొని ఏనుగులపైకి యువకులు ఎక్కడమే కారణం. కేరళలోని పాలక్కడ్‌లో త్రిథాల సాంస్కృతిక ఉత్సవం సందర్భంగా ఇలా జరిగింది. తమదేశంలోకి ప్రవేశించిన మెరుపుదాడికి పాల్పడిన హమాస్‌పై ఇజ్రాయేల్ యుద్ధం ప్రకటించింది. ఈ క్రమంలో గాజా నగరం పూర్తిగా శిథిలమైంది. ఇజ్రాయేల్ చర్యలను ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. హమాస్‌పై యుద్ధం పేరుతో అమాయక పౌరులను చంపుతోందని ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ చర్యకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వ్యాపించడంతో తీవ్ర విమర్శలు మొదలయ్యాయి.

హమాస్ నేతల ఫోటోలతో ఏనుగుల ఊరేగింపు

కేరళలోని పాలక్కడ్‌లో జరిగిన ఈ ఉత్సవం సందర్భంగా, హమాస్ నేతల ఫోటోలను పట్టుకుని యువకులు ఏనుగులపై కూర్చుని ఊరేగింపులో పాల్గొన్నారు. ఇది మొదటిది కాదు, గతేడాది కూడా కేరళలోని ర్యాలీలో హమాస్ నేతలు వర్చువల్‌గా పాల్గొన్న సంగతి తెలిసిందే. హమాస్‌ను ఉగ్రవాదిగా పరిగణించే ఇజ్రాయేల్, వారి చర్యలను తీవ్రంగా ఖండించింది. ఇలాంటి పర్వతంగత విభజన చేస్తున్న సంఘటన కేరళకు, దేశానికి మంచి పేరు తెచ్చుకోకూడదని అనేకమంది అభిప్రాయపడుతున్నారు.

లబీజేపీ తీవ్రంగా స్పందిస్తుంది

మతపరమైన ఈ వేడుకలో ఇటువంటి చర్యలకు అనుమతించడం ఏంటి? అని పలువురు నెటిజన్లు మండిపడుతున్నారు. గతేడాది కేరళలో జరిగిన ర్యాలీలో హమాస్ నేతలు వర్చువల్‌గా పాల్గొనడంపై కలకలం రేగిన విషయం తెలిసిందే. దీనిపై అప్పట్లో బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తాజా ఘటనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కే సురేంద్రన్ ప్రస్తావిస్తూ.. అప్పట్లో ఎల్డీఎఫ్ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు హమాస్ ఉగ్రవాదులను పొగుడుతూ ఏనుగులపై ఊరేగించారని.. ఇలాంటి వాటి ద్వారా ఏం సందేశం ఇవ్వాలనుకున్నారని ఆయన ప్రశ్నించారు.ముఖ్యమంత్రి పినరయి విజయన్ దీనిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని నిలదీశారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే రాజీనామా చేసి.. 'పరాజయన్' అయినట్లు అంగీకరించాలని వ్యంగ్యాస్త్రాలు



సంధించారు. అయితే, నిర్వాహక కమిటీలో ఓ సభ్యుడు మాట్లాడుతూ.ఊరేగింపుపై మతపరమైన సమస్యను రేకెత్తించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీనికి మతపరమైన ఉత్సవంతో ఎలాంటి సంబంధం లేదని అన్నారు. అటు, కాంగ్రెస్ నేత బలరామ్ సైతం ఫేస్‌బుక్‌లో స్పందించారు. త్రిథాల ఉత్సవం చుట్టూ ఉన్న వివాదాన్ని జాతీయ స్థాయిలో ముస్లిం సమాజం, కేరళను లక్ష్యంగా చేసుకోవడానికి మీడియాలోని ఒక వర్గం ప్రయత్నిస్తోందని బలరామ్ విమర్శించారు.

రాజకీయ విభజనపై విమర్శలు

ఈ వివాదం రాజకీయ గందరగోళానికి దారితీసింది. కాంగ్రెస్ నేత బలరామ్, "త్రిథాల ఉత్సవాన్ని ముస్లిం వ్యతిరేక ప్రచారంలో భాగంగా రాజకీయ వర్గాలు నెరవేర్చాలని ప్రయత్నిస్తున్నాయి," అని అన్నారు. ఆయన సమర్థించినప్పటికీ, ఉత్సవానికి ఎటువంటి మతపరమైన సంబంధం లేదని తెలిపారు.

సంక్షిప్తంగా : కేరళలోని పాలక్కడ్‌లో జరిగిన త్రిథాల సాంస్కృతిక ఉత్సవం వివాదాస్పదంగా మారింది. హమాస్ నేతల ఫోటోలను పట్టుకుని ఏనుగులపై ఎక్కిన యువకులు, దేశవ్యాప్తంగా విమర్శల రేలు పొంది, రాజకీయ వ్యాఖ్యలు, విమర్శలు పెరిగాయి. ఈ వివాదం మరిన్ని రాజకీయ తీవ్రతలను తెచ్చుకోవచ్చు.

# నేషనల్ హైవే 16 పై పోలీసుల తనిఖీలలో గంజాయి తరలిస్తున్న ముఠా అరెస్ట్





ఉలవపాడు ఫిబ్రవరి 18 నివాస్ న్యూస్ ప్రతినిధి గత కొంతకాలంగా కొంతమంది వ్యక్తులు నేషనల్ హైవే 16 మీదుగా చెన్నై నెల్లూరుకుగంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నారని అందిన సమాచారం మేరకు నెల్లూరు జిల్లా ఎస్పీ జి .కృష్ణ కాంత్ ఆదేశాలు మేరకు కందుకూరు ఎస్ డి పి ఓ. సిహెచ్ .వి బి .సుబ్రహ్మణ్యం సూచనల మేరకు కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. వెంకటేశ్వరరావు. ఉలవపాడు ఎస్సై అంకమ్మ. ఆధ్వర్యంలో మంగళవారం నిఘా లో భాగంగా ఎన్హెచ్ 16 కందుకూరు నియోజకవర్గంఉలవపాడు దక్షిణ బైపాస్ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడికి కొద్ది దూరంలో కందుకూరు సిఐ ఉలవపాడు ఎస్ఐ సిబ్బందితో కలిసివాహన తనిఖీలు చేస్తుండగా ఏపీ 30 టి ఏ 44 46 క్యాబ్ వాహనంలో గంజాయిని తరలిస్తున్నముద్దాయిలు ఇల్లపు నాగేశ్వరరావు .తాడి నాగ సత్యనారాయణ. దుర్గారావు. పోలీసు వారిని చూచి వాహనాన్ని వెనక్కి తిప్పి పారిపోవు టకు ప్రయత్నించగా వారిని వెంబడించి పట్టుకునే సమయంలో ఏ3 దుర్గారావు తప్పించుకొనిపారిపోగా మిగిలిన ఇద్దరినీ పట్టుకొని విచారించగా గంజాయి తరలిస్తున్నట్టు తేటతెల్లమవడంతో వారి వద్ద నుండి 95 ప్యాకెట్లలో 17,50,000 విలువ గల100 కేజీల గంజాయిని మూడు సెల్ ఫోన్ లను వాహనాన్ని స్వాధీనపరుచుకున్నారు .పరారీలో ఉన్న దుర్గారావు. ఆనంద వేలును అరెస్టు చేయవలసి ఉందని ముద్దాయిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామనికందుకూరు ఎస్ డి పి ఓ.సిహెచ్. వి. బి. సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

# మహిళ యూనివర్సిటీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ



క్యాంపస్ (తిరుపతి) :నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీ పద్మావతి మహిళ యూనివర్సిటీలో నెలకొన్న హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మహిళా యూనివర్సిటీ నాయకురాలు సునీత, నగర అధ్యక్ష, కార్యదర్శులు బాల, తేజ యూనివర్సిటీ వీసీ ఆచార్య వి.ఉమాకి మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు వర్సిటీ వసతి గృహాల్లో విద్యార్థులకు కలిగే సమస్యలను వివరించారు. యూనివర్సిటీలో హాస్టల్ లో విద్యార్థినీలకు సరిపడినంత భోజనం అందడం లేదని, అదే విధంగా నాణ్యమైన భోజనం అందటం లేదని వారు వీసీకి వివరించారు.

# సమస్యలను పరిష్కరించండి : ఆశావర్కర్ల ధర్నా

మదనపల్లె అర్బన్ (అన్నమయ్య)నివాస్ న్యూస్ ప్రతినిధి ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, పెన్షన్ రూ.10 వేలు ఇవ్వాలని, పని భారాన్ని తగ్గించాలని నినాదాలు చేశారు. ఆశా వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ మాట్లాడుతూ ఆశావర్కర్స్ తో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారే తప్ప కనీస వేతనం చెల్లించలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశా వర్కర్స్ కు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశాలుగా మార్చాలని, పనిభారాన్ని తగ్గించాలని, ఆన్‌లైన్ రికార్డు పనిని ఒకసారి మాత్రమే చేయించాలని తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనివాసులు మాట్లాడుతూ ఆశాలకు రూ. 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ సెలవులు, మెడికల్ సెలవులు ఇవ్వాలని కోరారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాన్నారు. మరణించిన ఆశా కుటుంబంలో అర్హులైనవారిని ఆశాలుగా తీసుకోవాలని, ఏఎన్ఎం హెల్త్ సెక్రటరీల నియామకాలలో ఆశలకు వెయిటేజ్



ఇవ్వాలన్నారు. ఆశా ల న్యాయమైన సమస్యలను పరిష్కరించని పక్షంలో ఆందోళనలు ఉధఅతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమామని, హారిక, గీత డివిజన్ పరిధిలోని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# హాట్ బ్యూటీ వేడెక్కించే భంగిమలు



ఇన్ స్టా ఫాలోవర్స్ కి షామా సికిందర్ పరిచయం అవసరం లేదు. నిరంతరం వేడెక్కించే ఫోటోషూట్లతో ఈ మాధ్యమంలో తరచుగా అభిమానులకు ట్రీటిస్తూనే ఉంది ఈ భామ. షామా బోల్డ్ యాటిట్యూడ్ స్పైసీ కామెంట్స్ పై నిరంతరం అభిమానులు రియాక్ట్ అవుతూనే ఉన్నారు. తాజాగా షామా జిమ్ లో కసరత్తులు చేస్తున్న ఫోటోషూట్ ని షేర్ చేసింది. రకరకాల భంగిమల్లో బరువైన డంబెల్స్ ఎత్తుతూ కనిపించింది. షోల్డర్ బైసెప్స్ సహా పొట్ట చుట్టూ కొలెస్ట్రరాల్ ని కంట్రోల్ చేసే కసరత్తులు చేస్తోంది. షామా ఒక్కో భంగిమలో ఒక్కో కోణంలో హీట్ పుట్టిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి. ఇంతకుముందే షామా తన ఇన్ స్టాలో ఒక బోల్డ్ వీడియోను షేర్ చేయగా అది వైరల్ అయ్యింది. షామా జాలీ వెకేషన్ నుంచి వీడియో ఇది. ఇందులో ఎరుపు రంగు మోనోకినీలో సముద్రంలోకి దూకి సరదాగా గడిపింది. అభిమానులు ఆమె పోస్ట్ పై కామెంట్లతో విరుచుకుపడ్డారు. వెంటనే ఆ వీడియో వైరల్ గా మారింది. ఒక వినియోగదారు… "అబ్సొల్యూట్ స్టన్నర్… చాలా బ్రహ్మాండంగా ఉంది!" అని రాస్తే.. మరొకరు 'నీటిలో అగ్గి రాజేసింది" అని రాశారు. ఇప్పుడు జిమ్ లో రకరకాల భంగిమలతో షామా మంటలు పుట్టిస్తోంది. ప్రమాదకర డిజార్డర్ తో కలత నటి కం మోడల్ గా సుపరిచితమైన షామా సికిందర్ గత కొంతకాలంగా విదేశీ ప్రియుడు జేమ్స్ తో ప్రేమలో ఉంది. ఇటీవలే పెళ్లాడింది. జేమ్స్ ని కలవడానికి ముందు డిప్రెషన్ – బైపోలార్ డిజార్డర్ కి గురయ్యానని కూడా షామా వెల్లడించింది. షామా సికిందర్ –జేమ్స్ మిల్లిరాన్ జంట ఇటీవల కపుల్ గోల్స్ గురించి మాట్లాడుతూ తమ ప్రేమకథను రివీల్ చేశారు. గతంలో పలుమార్లు ప్రేమలో పడ్డ షామా రిలేషన్ షిప్స్ పరంగా తీవ్రంగా గాయపడిందట. దీని కారణంగా జేమ్స్ ని కలిసాక అతడు సరైనవాడని కనుగొంది. తన నిర్ణయం సరైనదని షామా అంగీకరించింది. తను ఇంకా మాట్లాడుతూ– "జీవితంలో ప్రతిదాన్ని ప్రశ్నించడానికి మనం శిక్షణ పొందాము. ఏదైనా మంచి జరిగినప్పుడు.. మనం ఇంకా ఎక్కువగా ప్రశ్నిస్తాము! నాకు మంచి జరగడం ఎక్కడ? నా మెదడు గాయాల పాలైంది. అనేక వైఫల్యాలకు అలవాటు పడింది.

# బాలన్ బోల్డ్ అందాలు

భూల్ భూలైయా 3 లో నటించిన విద్యాబాలన్ అత్యుత్తమ నట ప్రదర్శనతో హృదయాలను గెలుచుకున్నారు. భూల్ భూలైయా 3లో నటించిన విద్యాబాలన్ అత్యుత్తమ నట ప్రదర్శనతో హృదయాలను గెలుచుకున్నారు. కెరీర్ లో ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో నటించిన బాలన్, ఈసారి కూడా పెద్ద తెరపై వైవిధ్యమైన పాత్రతో తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఇది బాలన్ కి కెరీర్ పరంగా చాలా కీలకమైన సమయం. వరుసగా సినిమాలకు సంతకాలు చేస్తోంది. అదే సమయంలో బాలన్ వరుస ఫోటోషూట్లు వెబ్‌లో దుమారం రేపుతున్నాయి. ఈ బ్యూటీ తదుపరి ఏ సినిమాలో నటిస్తోంది అనేది అటుంచితే, ఇప్పటికి ఘాటైన ఫోటోషూట్లను షేర్ చేస్తూ యూత్‌లో తన బోల్డ్ ఇమేజ్ ని కాపాడుకుంటోంది. తాజాగా విద్యా బాలన్ తన టోన్డ్ బాడీ అందాలను ఆవిష్కరిస్తూ గుబులు రేపుతోంది. ఇన్‌స్టాలో షేర్ చేసిన ఈ ఫోటోషూట్ ఇప్పుడు నెట్‌లో వైరల్‌గా మారుతోంది. , ఇదేం టార్చర్ కాంజీవరం చీరలో లేదా బ్రీజీ లినెన్ చీరలో కనిపించినా బాలన్ కి అవి వందశాతం యాప్ట్. కానీ అందుకు భిన్నంగా పూర్తి మోడ్రన్ దుస్తుల్లోను బాలన్ అంతే అందంగా కనిపిస్తుంది. ఈ బ్యూటీ మోడ్రన్ అటైర్ కి అంతే బాగా సూటబుల్. విద్యా బాలన్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న ఎథ్నిక్ ఫ్యాషన్ బ్రాండ్ అక్కడ అభిమానులు చీరలు ధరించి కనిపించారు. బనారసి సిల్క్ చీర ధరించి, తన అమ్మమ్మ తన మొదటి చీరను బహుమతిగా ఇచ్చిన జ్ఞాపకాలను, ముంబైలోని చెంబూర్‌లో పెరిగిన జ్ఞాపకాలను బాలన్ ఈ సందర్భంగా గుర్తుచేసుకుంది. మీ సినిమాల విషయానికి వస్తే, లుక్ పరంగా తీసుకునే జాగ్రత్తలు ఎలా ఉంటాయి? అని తాజా ఇంటర్వ్యూలో ప్రశ్నించగా బాలన్ సమాధానం ఆలోచింపజేసింది. నేను ఒక పాత్రపై పని



చేస్తున్నప్పుడు, ఆ పాత్ర ఏమి ధరిస్తుందో నిర్దేశిస్తుంది. నాకు కచ్చితంగా ఒక దృక్కోణం ఉంటుంది. ప్రతి సినిమాలో నేను వేరే పాత్రను పోషిస్తున్నప్పటికీ, నా వ్యక్తిత్వానికి సరిపోని వస్తువులను నేను ధరించలేను. సాధారణంగా చెప్పాలంటే, నా పాత్రల వార్డ్‌రోబ్‌ను సృష్టించినందుకు నేను ఎటువంటి క్రెడిట్ తీసుకోలేను. ఎందుకంటే పాత్రను అర్థం చేసుకున్న కొంతమంది మంచి కాస్ట్యూమ్ డిజైనర్లతో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించింది! అని బాలన్ తెలిపింది

# బికినీ కంటే ఘాటుగా శ్రీముఖి గ్లామర్ ట్రీట్


టెలివిజన్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న యాంకర్ శ్రీముఖి, ఇప్పుడు తన సోషల్ మీడియాలో గ్లామర్ తో మరింతగా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. టెలివిజన్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న యాంకర్ శ్రీముఖి, ఇప్పుడు తన సోషల్ మీడియాలో గ్లామర్ తో మరింతగా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. ఆమె కెరీర్ ప్రారంభంలోనే ఎనర్జిటిక్ యాంకరింగ్‌తో అభిమానులను సంపాదించుకుంది. బుల్లితెరపై వరుసగా రియాలిటీ షోలు, ఈవెంట్ హోస్టింగ్ చేస్తూ, ఆ తర్వాత వెండితెరకు అడుగుపెట్టింది. , ఆమె యాంకరింగ్‌తో తిరుగులేని క్రేజ్‌ను అందుకుంది. శ్రీముఖి కెరీర్‌లో కీలక మలుపు బిగ్ బాస్ షోతో వచ్చింది. ఈ షో ద్వారా ఆమెకి ప్రేక్షకుల్లో మరింత క్రేజ్ పెరిగింది. సీనియర్ యాంకర్ల సరసన నిలిచేందుకు ప్రయత్నించిన శ్రీముఖి, తన స్టైల్, హాస్యప్రాయం, గ్లామర్ మేకోవర్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇదేం టార్చర్ ఇప్పుడు టెలివిజన్ ప్రోగ్రామ్స్ తో పాటు వెబ్ షోలు, ఓటీటీ కంటెంట్, ప్రత్యేక ఈవెంట్లకు హోస్ట్‌గా మారుతూ తన మార్కును కొనసాగిస్తోంది. ఇటీవల శ్రీముఖి తన సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. థాయిలాండ్‌లోని ఫుకెట్ బీచ్‌లో శ్రీముఖి బ్లాక్ బీచ్ వేర్ లో స్టన్నింగ్ లుక్‌లో కనిపించింది.



బీచ్ బ్రీజ్, సముద్రపు వెన్యూ ఆమె అందాన్ని మరింత హైలైట్ చేస్తూ ఉంది.

నివాస్ న్యూస్ సినిమా

# అందాల బుసలు కొడుతున్న నాగిని..!



బాలీవుడ్ బ్యూటీ మౌని రాయ్ అంటే తెలియని సినీ ప్రియులు ఉండరు. సినిమాలు సీరియల్స్ ఇలా రెండిటి మీద అమ్మడు ఆధిపత్యం చలాయిస్తుంది. సీరియల్స్ లో చేసిన కొందరికి సిల్వర్ స్క్రీన్ పై లక్ కలిసి రాదు. కానీ మౌని రాయ్ మాత్రం బుల్లితెర మీద సందడి చేసి ఆ తర్వాత సిల్వర్ స్క్రీన్ పై తన సత్తా చాటుతోంది. ముఖ్యంగా 2015 నుంచి 2019 వరకు నాగిని సీరియల్ తో మౌని రాయ్ చాలా పాపులర్ అయ్యింది. ఆ సీరియల్ ద్వారా సౌత్ ఆడియన్స్ కు పరిచయమైంది మౌని రాయ్. తెలుగులో కూడా నాగిని సీరియల్ సూపర్ హిట్ అయ్యింది. అందుకే మౌని రాయ్ కి తెలుగు ప్రేక్షకులు కూడా ఫ్యాన్స్ గా మారారు. ఇటీవల వచ్చిన బ్రహ్మాస్త్ర సినిమాలో ఆమె నెగెటివ్ రోల్ లో మెప్పించింది. ఓ పక్క సినిమాల్లో తన పాత్రలతో అలరిస్తున్న మౌని రాయ్ మరోపక్క తన ఫోటో షూట్స్ తో కూడా ఫాలోవర్స్ ని ఇంప్రెస్ చేస్తుంది. అందాల వడ్డనలో అదరహో అనిపించే ఈ నాగిని లేటెస్ట్ గా అందాలతో బుసలు కొడుతుంది. బ్లాక్ కలర్ నైట్ పెటీ కోట్ తో ఎద అందాలు ప్రదర్శిస్తూ అమ్మడు చేసిన హాట్ షో సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. గ్లామర్ షో లో తనను మించిన వారు లేరని పించేలా మౌనీ రాయ్ రెచ్చిపోతుంది. పెళ్లైన భామలు స్కిన్ షో కి దూరంగా ఉంటారు కానీ ఆ విషయంలో మౌని రాయ్ వెనక్కి తగ్గడం లేదు. ఆఫ్టర్ మ్యారేజ్ కూడా అమ్మడు తన అందాల ప్రదర్శన ఆపట్లేదు. ఇంకా చెప్పాలంటే ఎలాగు పెళ్లైంది కదా అని హాట్ షో రెట్టింపు చేస్తుంది. అమ్మడి బికిని షోలు ఎప్పుడూ బ్లాక్ బస్టర్ అనిపిస్తాయి. తన గ్లామర్ టాక్ తో కుర్రాళ్లని డిస్టర్బ్ చేస్తుంది మౌని రాయ్. మౌని రాయ్ లేటేస్ట్ ఫోటో షూట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అమ్మడి షోకి బీ టౌన్ ఆడియన్స్ మాత్రమే కాదు సౌత్ ఆడియన్స్ కూడా సూపర్ అనేస్తున్నారు.